# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** 2019-20 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో (ఏప్రిల్ - సెప్టెంబరు) స్థూలంగా ఎంత మొత్తం రుణం తీసుకోనున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ ఇటీవల వెల్లడించింది? (2019-20 మొత్తం ఆర్థిక సంవత్సరంలో స్థూలంగా రూ. 7.1 లక్షల కోట్ల రుణం తీసుకునేందుకు బడ్జెట్‌లో ప్రతిపాదించారు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న రూ. 5.71 లక్షల కోట్ల కంటే ఇది ఎక్కువ.)

1) రూ. 3.42 లక్షల కోట్లు 2) రూ. 3.82 లక్షల కోట్లు

3) రూ. 4.42 లక్షల కోట్లు 4) రూ. 4.82 లక్షల కోట్లు

**2.** విధి నిర్వహణలో భాగంగా కశ్మీర్ లోయలోకి రాకపోకలు సాగించే సీఆర్‌పీఎఫ్ వాహనశ్రేణి భద్రతకు సంబంధించి విడుదలైన నూతన మార్గదర్శకాల ప్రకారం ఇకపై ఈ వాహనశ్రేణిలో వాహనాల సంఖ్య ఎంతకు మించరాదు?

1) 10 2) 20 3) 30 4) 40

**3.** ఏ ఈశాన్య రాష్ట్రంలో 32 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వివాదాస్పద సైనిక దళాల ప్రత్యేక అధికారాల చట్టం (ఏఎఫ్ఎస్‌పీఏ) అమలును పాక్షికంగా ఎత్తివేస్తూ కేంద్ర హోంశాఖ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది? (రాష్ట్రంలో ఏఎఫ్ఎస్‌పీఏ అమల్లో ఉన్న 9 జిల్లాలకుగాను 3 జిల్లాల పరిధిలో ఏఎఫ్ఎస్‌పీఏను పాక్షికంగా ఎత్తివేస్తున్నట్లు తెలిపింది.)

1) అరుణాచల్‌ప్రదేశ్ 2) నాగాలాండ్

3) మణిపూర్ 4) త్రిపుర

4. భారత్‌లో ఉద్యోగులు పనిచేసేందుకు ఎక్కువగా ఇష్టపడే కంపెనీల పేర్లతో సోషల్ మీడియా నెట్‌వర్క్ సంస్థ లింక్డ్ ఇన్ రూపొందించిన తాజా జాబితాలో తొలి అయిదు స్థానాల్లో నిలిచిన కంపెనీల సరైన వరుస క్రమాన్ని గుర్తించండి.

1) ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, ఓయో, వన్97, ఉబర్

2) అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, ఓయో, వన్97, ఉబర్

3) ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, ఉబర్, ఓయో, స్విగ్గీ

4) అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్విగ్గీ, ఓయో, ఉబర్

**5.** యూపీఎస్‌సీ ఇటీవల విడుదల చేసిన సివిల్స్ - 2018 ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో అగ్రస్థానంలో ఎవరు నిలిచారు?

1) అక్షత్ జైన్, రాజస్థాన్

2) కనిషక్ కటారియా, రాజస్థాన్

3) శుభమ్ గుప్తా, మహారాష్ట్ర

4) సృష్టి జయంత్ దేశ్‌ముఖ్, మధ్యప్రదేశ్

**6.** భారత పురుషుల హాకీ జట్టు నూతన కోచ్‌గా ఏ దేశానికి చెందిన గ్రాహం రీడ్ ఎంపికయ్యారు?

1) ఇంగ్లండ్ 2) మలేషియా 3) ఫ్రాన్స్ 4) ఆస్ట్రేలియా

**జవాబులు: 1–3, 2–4, 3–1, 4–1, 5–2, 6–4**

## అంతర్జాతీయం

**1.** ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?

1) ఏప్రిల్ 1 2) ఏప్రిల్ 2 3) ఏప్రిల్ 3 4) ఏప్రిల్ 4

**2.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) ఉద్రిక్తలతోపాటు ఆర్థిక అనిశ్చితుల వల్ల 2019లో ప్రపంచ వాణిజ్య వృద్ధి 2.6 శాతంగా ఉంటుందని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) అంచనావేసింది.

బి) ఈ ఏడాది అంతర్జాతీయ వాణిజ్యం 3.7 శాతం మేర వృద్ధి చెందవచ్చని గతంలో డబ్ల్యూటీవో అంచనా వేయగా, దీన్ని తాజాగా 2.6 శాతానికి తగ్గించింది.

సి) ప్రపంచ వాణిజ్య వృద్ధి 2018 సంవత్సరానికి 4.4 శాతంగా ఉంటుందని డబ్ల్యూటీవో గతేడాది అంచనా వేయగా, తాజాగా విడుదల చేసిన వార్షిక గణాంకాల్లో అది 3 శాతానికే పరిమితమయ్యింది.

డి) డబ్ల్యూటీవో డైరెక్టర్ జనరల్ రాబర్టో అజెవెడో.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

**3.** బహుళ ప్రయోజనకర 24 ఎంహెచ్-60 ఆర్ సీహాక్ హెలికాప్టర్లను భారత్‌కు విక్రయించాలని ఇటీవల ఏ దేశం నిర్ణయించింది? (ఈ ఒప్పందం విలువ 260 కోట్ల డాలర్లు. ప్రస్తుతం భారత్ ఉపయోగిస్తున్న బ్రిటిష్ తయారీ సీకింగ్ హెలికాప్టర్ల స్థానే సీహాక్ హెలికాప్టర్లను చేరుస్తారు.)

1) ఫ్రాన్స్ 2) అమెరికా 3) రష్యా 4) ఇజ్రాయెల్

**4.** ఏషియన్ డెవలప్‌మెంట్ ఔట్‌లుక్ - 2019 పేరుతో ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం 2019 - 20 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు అంచనా ఎంత శాతంగా ఉంది?

1) 7% 2) 7.2% 3) 7.4% 4) 7.6%

**5.** 'గేమ్ ఛేంజర్' అనే పుస్తకం ఏ పాకిస్థానీ మాజీ క్రికెటర్ జీవిత చరిత్ర?

1) ఇమ్రాన్‌ఖాన్ 2) షోయబ్ అక్తర్ 3) షాహిద్ అఫ్రిది 4) వసీం అక్రమ్

6. వివిధ దేశాల అధినేతలు, అధ్యక్షులు, రాజులకు యూఏఈ ప్రభుత్వం అందించే అత్యున్నత జయేద్ మెడల్‌ను ఇటీవల ఎవరికి ప్రకటించింది?

1) నరేంద్ర మోదీ 2) వ్లాదిమిర్ పుతిన్ 3) డొనాల్డ్ ట్రంప్ 4) ఏంజెలా మెర్కెల్

**జవాబులు: 1–2, 2–4, 3–2, 4–2, 5–3, 6–1.**

## రాష్ట్రీయం

**1.** ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖ గణాంకాల ప్రకారం 2018-19 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా రాష్ట్రంలోని ఏ జిల్లాలో అత్యధికంగా రూ. 1000 కోట్లకు పైగా పనులు చేపట్టారు?

1) శ్రీకాకుళం 2) ప్రకాశం 3) తూర్పు గోదావరి 4) అనంతపురం

**2.** ఆంధ్రప్రదేశ్‌లోని చిన్న నీటి పథకాలు - లబ్ధి పొందే జిల్లాలకు సంబంధించి సరైన జతలను గుర్తించండి.

ఎ) సిద్ధాపురం 1) తూర్పు గోదావరి

బి) ఎర్ర కాలువ 2) అనంతపురం

సి) మారాల 3) పశ్చిమ గోదావరి

డి) పురుషోత్తపట్నం 4) కర్నూలు

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-2, బి-1, సి-4, డి-3

3) ఎ-4, బి-1, సి-2, డి-3 4) ఎ-4, బి-3, సి-2, డి-1

**3.** 2019-20 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో తెలుగు రాష్ట్రాల్లోని కూలీలకు రోజువారీ వేతనాన్ని ఎంత మొత్తంగా నిర్ణయించారు? (హరియాణాలో వేతనాన్ని గరిష్ఠంగా రూ. 284, కనిష్ఠంగా బిహార్, ఝార్ఖండ్‌లలో రూ. 171గా నిర్ణయించారు)

1) రూ. 201 2) రూ. 211 3) రూ. 221 4) రూ. 231

**4.** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) సింగరేణి బొగ్గు గనుల సంస్థ 2018-19 ఆర్థిక సంవత్సరంలో తన చరిత్రలోనే అత్యధిక టర్నోవర్, బొగ్గు రవాణా, ఉత్పత్తి సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది.

బి) అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే టర్నోవర్ (అమ్మకాల)లో 21 శాతం, బొగ్గు ఉత్పత్తిలో నాలుగు శాతం, బొగ్గు రవాణాలో అయిదు శాతం వృద్ధిని నమోదు చేసింది.

సి) సింగరేణి సంస్థ 2018-19లో 21 శాతం వృద్ధితో రూ. 25,828 కోట్ల అమ్మకాలు జరిపింది. 2017-18లో టర్నోవర్ రూ. 21,323 కోట్లు. బొగ్గు రవాణాలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని దాటి 101 శాతంతో 676.73 లక్షల టన్నుల బొగ్గును వివిధ పరిశ్రమలకు రవాణా చేసింది. అంతకుముందు ఏడాది రవాణా చేసిన 646.19 లక్షల టన్నులతో పోలిస్తే 5 శాతం వృద్ధి నమోదు చేసింది. 4 శాతం వృద్ధిరేటుతో 644.05 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించింది. అంతకుముందు ఏడాది 620 లక్షల టన్నులు ఉత్పత్తి చేసింది.

డి) సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. శ్రీధర్

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

**5.** 2019 ఏప్రిల్ 11న జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో ఎంత శాతం పోలింగ్ నమోదైంది?

1) 77.64% 2) 78.64% 3) 79.64% 4) 80.64%

**జవాబులు: 1–2, 2–4, 3–2, 4–4, 5–3**

## ఇతరాలు

**1.** ప్రధాని నరేంద్ర మోదీ జీవిత చరిత్రపై రూపొందిన పీఎం నరేంద్ర మోదీ అనే బాలీవుడ్ చిత్రానికి ఎవరు దర్శకత్వం వహించారు?

1) ఒమంగ్ కుమార్ 2) సందీప్ సింగ్ 3) హిమేష్ మోదక్ 4) మనోజ్ జోషి

**2.** ప్రపంచ ఇడ్లీ దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?

1) మార్చి 10 2) మార్చి 20 3) మార్చి 30 4) ఏప్రిల్ 1

**3.** చైనీస్ తైపీలోని తైయువాన్‌లో ఇటీవల ముగిసిన 12వ ఆసియా ఎయిర్‌గన్ షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో భారత్ సాధించిన మొత్తం పతకాలకు సంబంధించి సరైన సంఖ్య ఏది?

1) 15 పతకాలు (5 + 5 + 5) 2) 20 పతకాలు (12 + 4 + 4)

3) 25 పతకాలు (16 + 5 + 4) 4) 30 పతకాలు (20 + 8 + 2)

**4.** గత ఆర్థిక సంవత్సరానికి (2018-19) దేశంలో వస్తుసేవల పన్ను (జీఎస్‌టీ) వసూళ్లు ఎంత మొత్తానికి చేరుకున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ ఇటీవల ప్రకటించింది? (లక్షల కోట్లలో)

1) రూ. 10.77 2) రూ. 11.77 3) రూ. 12.77 4) రూ. 13.77

**5.** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) భారత క్రికెట్ జట్టు వరుసగా మూడో ఏడాది టెస్టుల్లో ఉత్తమ జట్టుగా నిలిచి ఛాంపియన్ షిప్ సాధించింది.

బి) ఏప్రిల్ 1 నాటికి భారత టెస్టు జట్టు 116 పాయింట్లతో టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచి ఐసీసీ టెస్టు ఛాంపియన్ షిప్ గదను నిలబెట్టుకుంది.

సి) విజేతకు బహుమతిగా ఇచ్చే గదతో పాటు మిలియన్ డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 6.92 కోట్లు)ని భారత జట్టు సొంతం చేసుకుంది.

డి) 2019, ఏప్రిల్ 1 నాటికి న్యూజిలాండ్ (108), దక్షిణాఫ్రికా (105), ఆస్ట్రేలియా (104) వరుసగా రెండు, మూడు, నాలుగు ర్యాంకుల్లో నిలిచాయి.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

6. కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) దేశంలో ప్రభుత్వ రంగంలో రెండో అతిపెద్ద బ్యాంకుగా బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) అవతరించింది.

బి) బీఓబీలోకి దేనా, విజయా బ్యాంకుల విలీనం 2019 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రావడంతో ఎస్‌బీఐ తర్వాత బీఓబీ 2వ స్థానంలోకి చేరింది. ఇప్పటివరకూ 2వ స్థానంలో ఉన్న పంజాబ్ నేషనల్ బ్యాంక్ 3వ స్థానంలోకి వెళ్లింది.

సి) ప్రభుత్వరంగ బ్యాంకుల్లో 2వ స్థానంలో నిలిచిన బీఓబీ మొత్తం బ్యాంకింగ్ రంగంలో ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ తర్వాత 3వ స్థానంలో నిలిచింది.

డి) తాజా విలీనంతో దేశంలో ప్రభుత్వరంగ బ్యాంకుల సంఖ్య 18కి తగ్గింది.

1) ఎ, బి మాత్రమే  2) ఎ, బి, సి మాత్రమే  3) ఎ, డి మాత్రమే  4) అన్నీ

**జవాబులు: 1–1, 2–3, 3–3, 4–2, 5–4, 6–4**

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net